

27 జూన్,2025 శుక్రవారం|పేజీలు:11

www.epaper.navabhoomi.in


# స్మార్ట్ సిటీగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలు

- ఏఐ టెక్నాలజీతో ట్రాఫిక్ నియంత్రణకు కసరత్తు
- కాలుష్య నియంత్రణకు 1000 ఎలక్ట్రిక్ బస్సులు
- రూ.586 కోట్ల వ్యయంతో నాలాల విస్తరణ
- 69 కిలోమీటర్ల పొడవు వరద నీటి కాలువల నిర్మాణం
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- రూ.1605 కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి
- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 26:** అత్యాధునిక సాంకేతికతను జోడించి హైదరాబాద్ నగరాన్ని స్మార్ట్ సిటీగా రూపుదిద్దడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రూ.45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న భెల్ జంక్షన్-అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులను పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.మోహన్ రెడ్డి, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ విభాగం అధికారులతో కలిసి మంత్రి గురువారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గాంధీ తమతో కలిసి వచ్చారని అభినందించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గాంధీ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాదును ఒక ట్రిలియన్ ఎకానమీ సిటీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. రూ.586 కోట్ల వ్యయంతో నాలాలు అభివృద్ధి చేస్తున్నామని, 69 కిలోమీటర్ల పొడవునా వరదనీటి కాలువలు నిర్మిస్తున్నామని వెల్లడించారు. కాలుష్య నియంత్రణకు హైదరాబాద్ మహా నగరంలో 1000 ఎలక్ట్రిక్ బస్సులను నడపడానికి చర్యలు తీసుకున్నామని, మరో 800 బస్సుల మంజూరు కోసం కేంద్ర మంత్రి కుమార స్వామి అంగీకరించారని మంత్రి వెల్లడించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించి సెన్సార్ల ద్వారా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భారీ నిర్మాణ సంస్థలు భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రి తెలిపారు. కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కోరిక మేరకు ఎస్ఎన్డీపీ పథకం కింద శంకర్ నగర్ నాలాను విస్తరించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారని మంత్రి తెలిపారు. పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రూ.1605 కోట్లు మంజూరు చేశారని కొనియాడారు. రూ.45 కోట్ల అంచనా వ్యయంతో 2.7 కిలోమీటర్ల పొడవునా 50 మీటర్ల వెడల్పుతో నాలుగు వరసల రహదారి విస్తరణ, రెండు వరసల సర్వీస్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలబెడతామని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. ఈ శంకుస్థాపనకు జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఎస్ఈ శ్రీలక్ష్మి, ఈఈ నామ్యా, డీఈ హరీష్ బాబు, ఏఈ శివకృష్ణ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కట్ల రఘుపతి రెడ్డి, దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, దుర్గం వీరేశం గౌడ్, జి.మోహన్ గౌడ్, కె.సునీత ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళవద్దు






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 26:** భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి :రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్ జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ఎన్ జి కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు.

ర్యాలీ క్లాక్ టవర్ చేరుకున్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని ,ఇందులో భాగంగా నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామన్నారు.త్వరలోనే సి ఎం తోదీనిని ప్రారంభిస్తామని, డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని,విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని,20 ఏండ్ల వరకు చదువు,స్పోర్ట్స్,యోగ పై దృష్టిపెట్టాలని, కోరారు.విద్యార్థులు,యువత సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని,చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలని, ప్రకాశం బజార్ లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామని,డిజిటల్ తరగతుల తో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులకు ఎం కావాలన్న ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ,మంత్రిగా సహకారం అందిస్తామన్నారు. డ్రగ్స్ కువ్యతిరేకంగా చురుకుగా ఉందాల ని,హైద్రాబాద్ లో డ్రగ్స్ పై కఠిన చర్యలుతీసుకొంటున్నామని,ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు.,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ మిషన్ పరివర్తన కింద వారం రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని,డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100 కు ఫోన్ చేయాలని ,డ్రగ్స్ వల్ల కుటుంబాలే నాశనం అవుతాయని అన్నారు.నల్గొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలోఅందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడడం చట్టరీత్య నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దనికోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డి డబ్ల్యుఓ కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి.డి ఈ ఓ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి,ఎస్ పిలు కార్యక్రమంలో పాల్గొన్న వారితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు .

# నల్లపోచమ్మ దేవాలయం భూమిని కాపాడండి

- ఎస్సీ అర్వమాల దళిత కులాలను వ్యతిరేకిస్తూ దౌర్జన్యంతో దేవాలయ భూమిని ఆక్రమిస్తున్న స్నేహపూరి కాలనీ వాసులు..

8

# ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు - 2025 ప్రారంభోత్సవం





హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 26: సందర్భంగా లంగర్ హౌజ్ చౌరస్తా లో శ్రీశ్రీశ్రీ గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించి ,అమ్మవారికి తొలి బోనం సమర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన ,సిపి సివి ఆనంద్ ,కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,ఇతర ముఖ్య నేతలు అధికారులు..హైదరాబాద్ సాంప్రదాయాలు ఆచారాలు ప్రపంచస్థాయిలో గుర్తించదగిన ఆషాఢ మాస బోనాలుఈరోజు తొలి బోనం గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,అమ్మవారికి బోనం సమర్పించడం జరిగింది.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ మొత్తం ప్రభుత్వం తరుపున ముఖ్యమైన దేవాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారుహైదరాబాద్ ప్రజలు వచ్చే భక్తులకు మంచి ఆతిధ్యం ఇచ్చేలా అంగరంగ వైభవంగా జరుపుకోవాలిబోనాల పండగ సందర్భంగా 3 వేల దేవాలయాలకు పండగ కోసం 20 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం కేటాయించింది.నెల రోజుల పాటు వివిధ ఆలయాల్లో బోనాలు సమర్పిస్తూ రంగం కార్యక్రమాలు ఉంటాయి..

# అడ్మిషన్ బిల్డింగ్ ఆవరణలో రోడ్డు బాగు చేయాలని విద్యార్థుల వినతి

## జెఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్‌కు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం వినతిపత్రం



కూకట్‌పల్లి, జూన్ 26 (నవభూమి ప్రతినిధి): జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టీయూహెచ్)లో అడ్మిషన్ బ్లాక్ ఆవరణలో ఉన్న రోడ్డును, జే హబ్ పరిసరాల డ్రైనేజ్ వ్యవస్థను తక్షణమే బాగుచేయాలని కోరుతూ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, దుర్గప్రసాద్ మాట్లాడుతూ అడ్మిషన్ బ్లాక్ వద్ద రోడ్డులో పెద్ద పగుళ్లు ఏర్పడి, ఇనుపరాడ్లు బయటపడుతున్నాయన్నారు. పరీక్షల కౌన్సిలింగ్, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లు ఇదే బ్లాక్‌లో జరుగుతుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..అదే విధంగా జేఎన్‌టీయూహెచ్ పరిధిలో డ్రైనేజ్ వ్యవస్థ దారుణంగా ఉందని, గతంలో ఎన్నో సార్లు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు స్పందించలేదని విమర్శించారు. మురికి నీటి వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే డ్రైనేజ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలని, అలాగే అడ్మిషన్ బ్లాక్ రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలని విద్యార్థులు రిజిస్ట్రార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు భాను ప్రకాష్, సంతోష్, హేమంత్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మేడ్చల్ డీఈఓ సస్పెండ్‌కు ఏఐవైఎఫ్ డిమాండ్

## అక్రమ పాఠశాల అనుమతులపై ఆగ్రహం





మేడ్చల్ - జూన్ 26:(నవభూమి ప్రతినిధి) సెయింట్ అన్నీస్ పాఠశాలకు నామమాత్రపు సీజ్ వేయటం వెనుక ఉద్దేశ్యంను బహిర్గతం చేయాలిడీఈఓ పై విచారణ జరపాలని ఆర్జేడీ కు ఏఐవైఎఫ్ వినతిపత్రం అందజేశారు.ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్ మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరంకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు పూర్తి స్థాయి తనిఖీలు చేయకుండానే విచ్చలవిడిగా ఓపెనింగ్ పర్మిషన్లను , విద్యాశాఖ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఏకపక్షంగా మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి తీసుకుంటున్న నిర్ణయాలపై సమగ్ర విచారణ జరిపి, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్యఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పాఠశాల రీజినల్ అడిషనల్ డైరెక్టర్ ఆర్జేడీ బి. అనసూయ కు ఏఐవైఎఫ్ బృందం వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ కాప్రా మండలం, కుషాయిగూడలో సెయింట్ ఆన్స్ పాఠశాల పేరులో అధికారిక పేరు తప్పు ఉందని సీబీఎస్ఈ బోర్డ్ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేపట్టారని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ధర్నా చేసిన సంగతి విదితమే. అయితే మేడ్చల్ జిల్లా డీఈఓ ఆదేశాలంటూ కాప్రా మండల ఇంఛార్జి ఎంఇఓ బాపు రెడ్డి సెయింట్ ఆన్స్ పాఠశాల గేటుకు తాళం వేసి, సీజ్ చేశారు. కానీ, ఆ పాఠశాలలో యధావిధిగా కార్యకలాపాలు జరుగుతున్నాయి. సదరు పాఠశాల తప్పు చేసిందని భావిస్తే నిబంధనల కు అనుగుణంగా కఠిన చర్యలు తీసుకోవాలి. ఒక గేట్ కు తాళం వేసి, మరో గేట్ గుండా కార్యకలాపాలు జరుపుకోవాలని డీఈఓ చెప్పడం వెనుక, సదరు అధికారి వ్యక్తిగతంగా అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ ఏకపక్షంగా వ్యవహరించడాన్ని ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఎవరి మెప్పు కోసం జిల్లా డీఈఓ తాత్కాలిక చర్యలు తీసుకున్నారో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

అందుకే మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలలకు డీఈఓ, మండల విద్యాశాఖాధికారులు వత్తాసు పలుకుతూ అక్రమ విద్యా వ్యాపారాన్నికు సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతంకు కృషి చేయాల్సినఅధికారులుప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలకు సహకరించడం సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, సాయిలు, అక్బర్,కళ్యాణ్పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా టీజీ ఎంఏబీ ప్రచారం:

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు




హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 26:ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు విశ్వేశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సినీ నటులు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ, టిఎఫ్ టిసి చైర్మన్ దిల్ రాజు, హోం శాఖ స్పెషల్ సీఎస్ రవి గుప్త, డీజీపీ జితేందర్, టిజిఎన్ఏబి డైరెక్టర్ సందీప్ శాండిల్య, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ తదితరులు.

# ఎంపీ వద్దిరాజుకు సత్కారం



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 26:రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను నిజామాబాద్ నగరానికి చెందిన బాపూజీ వచనాలయం కమిటీ ప్రముఖులు శాలువాతో సత్కరించారు.నిజామాబాద్ రాష్ట్రపతి రోడ్డులోని బాపూజీ వచనాలయం అధ్యక్షుడు గడ్డం భక్తవత్సలం, ఉపాధ్యక్షులు భవంతి దేవదాస్,బోగ అశోక్, సంయుక్త కార్యదర్శులు అల్లోళ్ల సాంబయ్య,పెంట దత్తాద్రి తదితర ప్రముఖులు మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ఆధ్వర్యాన ఎంపీ రవిచంద్రను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు ప్రముఖులు మరికల్ పోత సుధీర్ కుమార్ తదితరులు ఉన్నారు

# మచ్చ బొల్లారం డివిజన్లో పౌరుల సమస్యలు పరిష్కరించడానికి కృషి

## కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

అల్వాల్ , నవ భూమి ప్రతినిధి, జూన్ 26: మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో కాలనీలో బస్తీలలో పౌరుల సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ చెప్పారు. శుక్రవారం మా సంతోషి కాలనీ ఫేజ్ -1లో జరిగిన నివాసితుల సమావేశం మరియు పాదయాత్రలో కొత్త కాలనీ అధ్యక్షుడు ప్రసాద్ నియామకం తర్వాత జరిగిన ఆహ్వానం మేరకు పాల్గొన్నామని చెప్పారు . వాటర్ బోర్డ్ మేనేజర్ శ్రీ సుజయ్, ఇంజనీరింగ్ విభాగం రవళి %రాజు, నా% శానిటేషన్ బృందం మరియు ఇతర పౌర విభాగాల అధికారులు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కాలనీ సభ్యులతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వివరించారు. కాలనీలో తనిఖీ సమయంలో, పార్కులు, డ్రైనేజీ లైన్లు, రోడ్లు, మురికినీటి కాలువ, పార్కులు, ఆట స్థలాలు, వీధి దీపాలు, సాధారణ నిర్వహణ వంటి కీలకమైన పౌర మౌలిక సదుపాయాలను మేము సమీక్షించామని రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు . సమావేశం అనంతరం , మల్కాజ్‌గిరి కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్‌తో కలిసి, డివిజన్-13లోని సైనిక్‌పురిలోని వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్ జనరల్ మేనేజర్‌ను కలిశాను మరియు ఇప్పటికే మంజూరు చేయబడిన 12 పనులకు వెంటనే టెండర్లు పిలవాలని అభ్యర్థించాను. %జ+వీ% సానుకూలంగా స్పందించి సత్వర చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో ఏవైనా పౌర సమస్యలను పరిష్కరించడంలో నివాసితులకు సాధ్యమైన అన్ని సహాయాలను అందిస్తామని హామీ ఇచ్చారు. మరియు సకాలంలో పరిష్కారం కోసం సంబంధిత విభాగాలతో కలిసి పని చేస్తామని చెప్పారు . ఈ సందర్భంగా పౌరసంధానం నిర్వహించినట్లు రాజ్ జితేంద్ర నాథ్ చెప్పారు









## కర్నూలు జిల్లా జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడుగా మనీంద్రా బాబు మంగలి

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 26:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడుగా మునీంద్రా బాబు మంగలిని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ నియమించారు. ఈ మేరకు గురువారం మునీంద్రాకు ఆన్లైన్లో నియామక ఉత్తర్వులు అందజేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జై స్వరాజ్ పార్టీ శరవేగంగా విస్తరిస్తోందని, కొత్త తరానికి సరికొత్త రాజకీయాన్ని అందించే లక్ష్యంతో ముందుకు వచ్చిన తమ పార్టీని ఆబాల గోపాలం ఆదరిస్తోందని కేఎస్ఆర్ గౌడ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉత్తమమైన సిద్ధాంతం, కొత్త తరానికి రాజకీయ అవకాశాలు కలిస్తూ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే లక్ష్యంగా అణగారిన వర్గాలను కలుపుకుని ముందుకు పోతున్న జై స్వరాజ్ పార్టీలో పని చేయడం తనకెంతో ఆనందంగా ఉందని మునీంద్రా బాబు ఈ సందర్భంగా తెలిపారు. కర్నూలు జిల్లాలో పార్టీని నిర్మిస్తూ రానున్న వివిధ ఎన్నికల్లో పోటీ చేసేలా పార్టీని సిద్ధం చేస్తామని, అలాగే తనకు పార్టీ బాధ్యతలు అప్పగించిన జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ, జాతీయ కమిటీ, ఆంధ్రప్రదేశ్ శాఖ జై స్వరాజ్ పార్టీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మూడు చింతలపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతన కమిటీ ఎన్నిక





**మేడ్చల్ – జూన్ 26:(నవభూమి ప్రతినిధి )**నూతన కమిటీని ఎన్నుకోబడిన తరుణంలో చైర్మన్గా మర్యాల రమేష్మ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నకార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్యాదవ్,ఈకార్యక్రమంలో,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి ,సీనియర్ నాయకులు గొన్న మహేందర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరసింహులు యాదవ్,జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,శామీర్పేట్ మండల్ అధ్యక్షులు వైస్ గౌడ్,మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఆపరేషన్ సిందూర్ శోభయాత్ర




**ఉప్పల్ –నవ భూమి:** శ్రీసరస్వతీ శిశు మందిర్, ఉప్పల్ ప్రాథమిక పాఠశాల నుండి గురువారం ఉదయం 10.00 గంటలకు పాఠశాల విద్యార్థులతో ఆపరేషన్ సిందూర్ శోభయాత్ర నిర్వహించారు,ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల అంజిరెడ్డి,పాఠశాల మాతజీలు బొమ్మిడి మంజుల,పలుగు భార్గవి,వేమిరెడ్డి అనిత పోషకులు శ్రీయోభిలాషులు పురప్రముఖులు,విద్యాభిమానులు,స్వయం సేవకులు,విద్యార్థులు, పాల్గొన్నారు,

### శామీర్పేట మండల కార్యాలయంలో

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్

- అమ్మ చేతి వంటలా అద్భుతమైన రుచులు
- మహిళా సమాఖ్య మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు అజయ్ లక్ష్మి











**శామీర్పేట, జూన్ 26 (నవభూమి ప్రతినిధి) :** గ్రామీణ మహిళలను పారిశ్రామిక ేవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మహిళా సమాఖ్య మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు అజయ్ లక్ష్మి అన్నారు. మండల కేంద్రం శామీర్పేటలోని మండల ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా శక్తి క్యాంటీన్లలో ఆహారం రుచి అమ్మ చేతి వంటలా ఉండాలని అన్నారు. క్యాంటీన్లలో నాణ్యతకు శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ క్యాంటీన్లు ఓ బ్రాండ్ గా ఎదిగి దేశానికే ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నస్రీన్, పర్వీన్ లు మాట్లాడుతూ అమ్మ చేతి వంటల రుచికరమైన భోజనంతోపాటు బిర్యాని, చపాతీలు, టిఫిన్స్, స్నాక్స్, కూల్ డ్రింక్స్ లాంటివి తక్కువ ధరలకే అందిస్తున్నామని తెలిపారు. ఇక్కడి కార్యాలయాలకు వచ్చే ప్రజలకు తృప్తిగా నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నదే తమ లక్ష్యం అని తెలిపారు.

# ముదిరాజ్ల సమస్యలపై సీఎంతో చర్చిస్తా

### ఎంఈపిఏ ప్రతినిధులకు మంత్రి వాకిటి శ్రీహరి హామీ





**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 26:** మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మెపా తెలంగాణ బృందం తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ జాతి బిడ్డల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తామని మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ) బృందంతో రాష్ట్ర మత్స్యశాఖ, పశు సంవర్ధక, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. గురువారం హైదరాబాదులోని క్యాంప్ ఆఫీస్ లో మంత్రి శ్రీహరిని మెపా బృందం కలిసింది. ఈ సందర్భంగా మెపా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ తోపాటు, ముదిరాజులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. మత్స్యకారులకు ప్రస్తుతం ఉన్న ప్రమాద బీభ మొత్తాన్ని పెంచాలని కోరారు. 55 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ మేరకు మెపా ఆధ్వర్యంలో మంత్రి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి శ్రీహరి ముదిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ముదిరాజ్ ల ప్రతినిధిగా ప్రభుత్వంతో కొట్లాడి.. రిజర్వేషన్ సాధిస్తానని మెపా సభ్యులకు మంత్రి హామీ ఇచ్చారు. బి సి డి నుంచి బీసీఏలోకి చేర్చే అంశంపై కూడా సీఎంతో మాట్లాడుతానని అన్నారు. 15శాతంరిజర్వేషన్ పై కోర్టు పరిధి లో ఉన్న అంశంపై కూడా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని చెప్పారు. అనంతరం మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవన్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేయాలని మంత్రిని కోరారు. రాష్ట్ర గౌరవ సలహాదారు పులి ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు సంయుక్తంగా మాట్లాడుతూ.. తెలంగాణ లో ఎక్కువగా ముదిరాజ్ లు ఉన్న నేపథ్యంలో ప్రతి జిల్లాలో ముదిరాజ్ విద్యార్థులకు ముదిరాజ్ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మెపా బృందం ఆధ్వర్యంలో మంత్రి వాకిటి శ్రీహరికి ముదిరాజ్ కుల దైవం పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని బహుకరించి శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెపా గౌరవ సలహాదారులు పులి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ బోయిని జగన్మోహన్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్, ఉపాధ్యక్షులు పొన్నం రాజు, చిరుత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి,సింగారపు రామకృష్ణ,నీరటి రాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్, ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్,వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు నీరటి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి కావలి రాజు,గౌరవ అధ్యక్షులు జూలు వెంకటేష్, ఉపాధ్యక్షులు పోలమోని గోవిందరాజులు లతో పాటు రంగారెడ్డి, మేడ్చెల్ , యాదాద్రి, నల్లగొండ, హైదరాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, తదితర జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**మేడ్చల్ - జూన్ 26 :(నవభూమి ప్రతినిధి)**రైతుకు భరోసా-రేవంతన్న..9 రోజుల్లోనే 9,000 కోట్లు రైతు ఖాతాల్లోకి జమ చేసిన ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన రైతు భరోసా సంబురాల్లో అన్ని మండల,మున్సిపల్,కార్పొరేషన్ కేంద్రాలలో రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఈ రోజు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి గారిఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జితోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు రాపోలు రాములు,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్- జూన్ 26:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గంలోని. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్పార్టకార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారిని సంప్రదించగా వెంటనే స్పందించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి సిఎం ఆర్ ఎఫ్ మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 129 డివిజన్ సూరారం వాసులు కె . సయమ్మా 60,000/ రూ -, తొండం పోచమ్మ - రూ 30,000/-, 130 డివిజన్ సుభాష్ నగర్ వాసులు ఎర్రవెల్లి సంజీవ్ రెడ్డి- రూ 60,000/-, సోమన్నగారి సాకేత్ రెడ్డి - రూ 29,000/- , కొంపల్లి మున్సిపాలిటీ వంకాయల కోమల దేవి -రూ 25,000/-, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ -రూ 60,000/-%జవీ=ఖీ%-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పందరి రావు, సంతోష్ ముదిరాజ్, ఎండి లాయక్, ఎండి అంజాద్, సయ్యద్ షఫీ, సురేందర్ రెడ్డి, ఎండి గఫ్ఫార్, అజయ్, తులసి రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జులై 9న భారత దేశ వ్యాప్తంగా జరిగే

# సమ్మెను జయప్రదం చేయండి



**కుత్బుల్లాపూర్ - జూన్ 26:(నవభూమి ప్రతినిధి):** వామపక్ష కార్మిక సంఘాలుకేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత దేశ వ్యాప్తంగా జులై 9న జరగబోయే దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన నోటీసును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎండీ.షబ్బీర్ అలీకి ఇవ్వడం జరిగింది. నోటీసుతో పాటు కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మోడీ మూడో సారి భారత దేశ ప్రధానిగా ఎన్నికైన తరువాత దేశ వ్యాప్తంగా వున్న ప్రభుత్వ సంస్థలను ప్రవేటికరణ చేసి ఆధాని, అంబానీలకు దోసిపెట్టే పనిలో భాగంగా దేశ వ్యాప్తంగా కార్మికుల వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాడు అని వాటిని నిరసిస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు బదులుగా 4 లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు అని దేశ సమ్మె అల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జులై 9వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారు అని వారు అన్నారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు ప్రతి సంవత్సరం ఇచ్చే సబ్బులు, చెప్పులు, నూనె డబ్బులు, బట్టలు, చేతికి వేసుకునే గ్లౌజులు , రైన్కోట్లు, వెంటనే ఇవ్వాలని వారు డిమైండు చేశారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గత పాలకవర్గ సభ్యులను ఒకరకంగా ప్రతి రోజు ప్రజా, కార్మికవర్గాల కోసం పోరాటం చేసే నాయకులును ఒక రకంగా చూస్తున్నాడు అని అన్నారు. షబ్బీర్ అలీ మీ లావాదేవిలు మీకు ఉండవచ్చు కానీ నిరంతరం పేదప్రజలు, కార్మికుల, కర్షకుల కోసం పోరాడే వారికీ మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారికి గుర్తు చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక నాయకులు రవి, పెంటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### మచ్చ బొల్లారంలోని

# శ్రీ రాధాకృష్ణ బాలాజీ దేవాలయ భూమిని కాపాడాలి

**మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**





**ఆల్వాల్, నవ భూమి ప్రతినిధి, జూన్ 26:** మచ్చ బొల్లారం పరిధిలోని శ్రీ రాధాకృష్ణ బాలాజీ దేవాలయముసర్వేనెంబర్ 91లో ఒక ఎకరం 10 గుంటల విలువైన స్థలం ఒక ఎన్జీవో సంస్థ కి 33 సంవత్సరాల లీజు ఇచ్చే ప్రతిపాదనలను విరమించుకోవాలని ఆ విలువైన స్థలాన్ని కాపాడాలని ఎమ్మెల్యే ని మచ్చ బొల్లారం ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించగా ఎమ్మెల్యే మచ్చ బొల్లారం పరిధిలోని శ్రీ రాధాకృష్ణ బాలాజీ దేవాలయముసర్వేనెంబర్ 91లో ఒక ఎకరం 10 గుంటల విలువైన స్థలం ప్రైవేటు వ్యక్తులచే కబ్జా అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి ని శుక్రవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ ప్రధాన కార్యాలయం బొగ్గులకుంట అబిడ్స్ లో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

మల్కాజ్గిరి నియోజకవర్గం లోని మచ్చ బొల్లారం పరిధిలోని సర్వేనెంబర్ 91లో ఒక ఎకరం 10 గుంటల విలువైన స్థలం గతంలో , అన్యాక్రాంతం కాక గ్రామస్తులందరూ కలిసికట్టుగా భూమి కబ్జాదారులతో పోరాడి వివిధ కోర్టులలో కేసులు వేసి ఎన్నో ఏళ్లుగా ఏళ్లపాటు నడిచిన కోర్టు కేసులో దేవదాయ శాఖకు ఆలయ అధికారులకు భూములకు సంబంధించిన అన్ని రకాల రెవెన్యూ రికార్డులను కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం నుండి సేకరించి వారికి అందించి కోర్టులో ఈ భూములు దేవస్థానమునకు అనుకూలంగా తీర్పు వచ్చే విధంగా చూడటం జరిగింది. హైకోర్టులు ప్రతివాదులు ఎన్నో అప్పీలు చేసిన చివరకు దేవస్థానమునకు అనుకూలంగా తీర్పువచ్చి అట్టి స్థలము దేవస్థానం అధికారులు స్వాధీనం చేసుకుని అందులో దేవస్థానానికి చెందిన భూమిగా పేర్మొంటూ బోర్డు పాతడం జరిగినది.

ఇది ఇలా ఉండగా ప్రస్తుతం ఇట్టి భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు సుమారు 33 ఏళ్లపాటు లీజుకు ఇవ్వడానికి ప్రతిపాదనలు వస్తున్నాయని ఈ విలువైన స్థల పరిశీలన నిమిత్తం ఈనెల 19వ తేదీన దేవదాయ శాఖ ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ లోని అధికారులు రాగా ఈ భూమి లాంగ్ లీజ్ 33 సంవత్సరాల ప్రతిపాదనలు వస్తున్నాయని తెలిపారు. భూమిని లాంగ్ లీజ్ ప్రతిపాదనలకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, సదరు ప్రతిపాదన కార్యరూపం దాల్చినచో తిరిగి దేవాలయ భూమిగా క్రమంగా అన్యాకాంతం అయ్యే ప్రమాదం ఎంతైనా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారూ. ఈ విలువైన భూమి మచ్చ బొల్లారం మార్కెట్ ఏరియా పక్కన ప్రముఖ విలువైన ప్రదేశంలో ఉన్నందున ప్రైవేటు వ్యక్తులకు లాంగ్ లీజ్ కు ఇవ్వకుండా బహిరంగ వేలం ద్వారా స్వల్పకాలిక లీజులు ఇవ్వడం గానీ లేదా భూమిలో ఒక కల్యాణ మండపం నిర్మాణం దేవదాయ శాఖ నిర్మించుట గాని చేసినచో సదరు కల్యాణ మండపం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దాని ద్వారా దేవదాయమైన కూడా గణనీయమైన ఆదాయం సమకూరుస్తానని భావిస్తున్నాము. ఈవిలువైన స్థల పరిరక్షణ నిమిత్తం లాంగ్ లీజ్ ప్రతిపాదన విరమించవలసిందిగా కోరడమైనది. అదేవిధంగామల్కాజ్గిరి నియోజకవర్గనికి ఆషాడమాస బోనాల పండుగకు అధిక నిధులు కేటాయించాలని, నూతన దేవాలయాలకు కూడా నిధులు కేటాయించాలని, నియోజకవర్గంలోని పెద్ద దేవాలయాలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనే దేవాలయాల్లో రంగము పోతురాజుల వీరంగం చేసి దేవాలయాలకు అధిక నిధులు ఇచ్చే విధంగా కృషి చేయాలనిదేవాదయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణికి వినతి పత్రం అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందుకుగాను అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి సానుకూలంగా స్పందించారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, సురేందర్ రెడ్డి, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, రాజు, అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేటలో తప్పిపోయిన బాలుడు తాతకు అప్పగించిన పోలీసులు



**కూకట్పల్లి, జూన్ 25 (నవభూమి ప్రతినిధి) :** నిజాంపేట ప్రాంతంలో గుర్తుతెలియని స్థితిలో కేపిహెచ్బి పోలీసులను ఆశ్రయించిన 10 ఏళ్ల బాలుడు శ్రీనివాస్ను అధికారులు అతని తాతకు అప్పగించారు. శ్రీనివాస్ను కంచన నరసింహ (60) ప్రగతినగర్, రాజీవ్ గ్రుహకల్పకు చెందిన వారు తాతగా గుర్తించి పోలీసులను సంప్రదించారు. ధ్రువీకరణ అనంతరం బాలుడిని ఆయనకు అప్పగించినట్లు కేపి హెచ్బీ ఎస్ఐ కె.లింగం తెలిపారు. ఇటువంటి సంఘటనల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కనిపించిన చిన్నారుల వివరాలను పోలీసులకు వెంటనే తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సుభాష్ చంద్రబోస్ నగర్ - ఎలో మంజూరైన
## సిసి రోడ్ బస్తీలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- జూన్ 26:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ గాజులరామారం , సుభాష్ చంద్రబోస్ నగర్ - ఎ లో కాలనీవాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గణేష్ టెంపుల్ నుండి చిల్లా వరకు, బస్వరాజ్ ఇంటి నుండి చాన్ ఇంటివరకు, శ్రీను ఇంటి నుండి చిల్లావరకు, ట్రాన్స్ఫర్మర్ నుండి చంద్రగిరి బార్డర్ వరకు 38 లక్షలతో సీసీ రోడ్లు సాంక్షన్ అయినందున ఆయాబస్తిలనుపరిశీలించారు..అనంతరం బస్తివాసుల సమస్యను సత్వరగా పరిష్కారించినందుకు కూన శ్రీశైలం గౌడ్ కు త్ఞతలు తెలిపారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. ఎన్నో సంవత్సరాల నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ -ఎ లో కాలనీవాసులు రోడ్ల సమస్యతో ఇబ్బందిపడిన ఎ నాయకుడు పట్టించుకునే పాపానపోలే ఈ సమస్య నా దృష్టికి రాగానే సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన కుత్బుల్లాపూర్ ప్రజల నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అని గుర్తుచేసిన కాలానివాసుల అభిమానాన్నిమర్చిపోలేనన్నారు.సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బలరాం, జహంగీర్ భాయ్, పద్మా,గుమస్తా మధు, అభేద్, గట్టయ్య, డేవిడ్ రాజు, నాగరాజు, జర్జ్, రఘువీర్ రెడ్డి గార్లతో పాటు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం
### జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిఐ వెంకట్ రెడ్డి





**శామీర్‌పేట, జూన్ 26 (నవభూమి ప్రతినిధి) :** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పములో భాగస్వాములు కావడం కోసం విద్యార్డులకు అవగాహన సదస్సులు చేపడుతున్నామని జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిఐ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగము, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవము సందర్భంగా జీనోమ్ వ్యాలీ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్డులతో తుర్కపల్లి గ్రామంలో మెయిన్ రోడ్డు పై ర్యాలీ నిర్వహించినారు. ఈ ర్యాలీలో తుర్కపల్లి విజేత టెక్నో స్కూల్ విద్యార్డులు పాల్గొన్నారు. అదేవిధంగా కొల్తూర్, లాల్ గడి మలక్ పేట్ గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్డులకు అవగాహన సదస్సులు నిర్వహించి, విద్యార్డులతో సమాజములో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగముపై జరుగుతున్న పోరాటములో క్రియాశీల భాగస్వాములుగా మాదక ద్రవ్యాలకు బానిస అవ్వకుండా, డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలని సూచించారు. సమాజములో ఎవరైనా మాదక ద్రవ్యాలను ఉపయోగించినా, అక్రమంగా రవాణా చేసినా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 100 నెంబర్కు, పోలీసులకు గాని సమాచారం ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు.

## మహీంద్రా విశ్వవిద్యాలయం, ఇటాలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హాస్పిటాలిటీ మధ్య భాగస్వామ్యం



**హైదరాబాద్, జూన్ 24,: (నవభూమి ప్రతినిధి)**మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఇటలీలోని ప్రముఖ ఇటాలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హాస్పిటాలిటీకి చెందిన సీఏఎస్టీ అలిమెంటితో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ భాగస్వామ్యంపై మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదూరి, సీఏఎస్టీ అలిమెంటి సీఈఓ క్రిస్టియన్ కాంటలుప్పి సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, సీఏఎస్టీ సంయుక్తంగా ఇటాలియన్ గాస్ట్రోనమీ, ఇటాలియన్ పేస్ట్రీ ఆర్ట్స్ పై ప్రత్యేక మూడు నెలల షార్ట్ టర్మ్ కోర్సును అందించనున్నాయి. పాకశాస్త్రంపై ఆసక్తి, ప్రొఫెషనల్ గా ఎదగాలనుకునే వారికి ఈ కోర్సు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కోర్సు విశిష్టత ఏమిటంటే, ఇటలీకి చెందిన ప్రముఖ చెఫ్‌లు, పాకశాస్త్ర నిపుణులుస్వయంగాహైదరాబాదులోని మహీంద్రా విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో తరగతులు నిర్వహిస్తారు. దీంతోభారత్‌లోనివిద్యార్థులుఇటాలియన్ పాకశాస్త్ర సంప్రదాయాలు, ప్రాంతీయప్రత్యేకతలనుతెలుసుకోవచ్చు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదూరి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు అనుభవపూరిత అభ్యాసం, అంతర్జాతీయ పరిచయం, సాంస్కృతిక మార్పిడులతో కూడిన ఓ విశిష్టమైన శిక్షణ అందించాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. ఆతిథ్య రంగంలో యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందన్నారు. నైపుణ్యం తరగతుల వరకే పరిమితం కాకూడదన్నారు. విభిన్న అంశాల సమన్వయం, ప్రాక్టికల్ పరిజ్ఞానంతో ఉండాలన్నారు. పాఠ్య ప్రమాణాలు మెరుగుపరచడం, అకడమిక్ భాగస్వామ్యం, ఆవిష్కరణల కోసం నిర్మాణాత్మక పద్ధతులు అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగామహీంద్రావిశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ డీన్ షెఫ్ కే తిరుజ్ఞాన సంబంధం మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ప్రామాణిక పాకశాస్త్ర విద్యను అందించాలన్న మా నిబద్ధతకు ఈ భాగస్వామ్యం నిదర్శనమన్నారు. పాకశాస్త్ర శిక్షణలో సీఏఎస్టీ ప్రమాణాలు, ఆతిథ్య రంగంలో తదుపరి తరం నిపుణులను తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని బలపరుస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సీఏఎస్టీ అలిమెంటి సీఈఓ క్రిస్టియన్ కాంటలుప్పి మాట్లాడుతూ ఇటాలియన్ పాకశాస్త్ర నైపుణ్యాన్ని భారతీయులకు చేరవేయడానికి మహీంద్రా యూనివర్సిటీతో చేతులు కలపడం ఆనందంగా ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యాలు, ప్రపంచ సాంస్కృతిక దృష్టితో నూతన తరం పాకశాస్త్ర నిపుణులను తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యమన్నారు. ఈ భాగస్వామ్యం కేవలం విద్యా సంస్థల మధ్య ఒప్పందం కాదన్నారు. అది పాకశాస్త్ర విద్యలో ఆవిష్కరణ, ఉత్సాహం, శ్రేష్ఠత కోసం ఒక నిబద్ధత అన్నారు. ఈ ఒప్పందం ద్వారా స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇటలీలోని సీఏఎస్టీ క్యాంపస్‌లో విద్యను అభ్యసించే అవకాశం పొందుతారు. ఈ కార్యక్రమంలో సీఏఎస్టీ అలిమెంటి అకడమిక్ మేనేజర్ అన్నా మారియా స్కాటెనా, అకడమిక్ బిజినెస్ గ్రోత్ కన్సల్టెంట్ సన్నీ మెనన్ పాల్గొన్నారు.

## నేటినుంచి శ్రీకనుక దుర్గ అమ్మవారి వారాహి నవరాత్రి ఉత్సవాలు







**కుత్బుల్లాపూర్ - జూన్ 26: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేటలో వెలసినటువంటి శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఈరోజు నుంచి పది రోజులు వారాహి నవరాత్రులు అత్యంత వైభవ వేతముగా ప్రారంభమయాయ్యాయి. ఇందులో భాగంగా ఈరోజు అమ్మవారి దగ్గర గ్రామ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని లోక కళ్యాణం కోసం ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి పూజా కార్యక్రమాన్ని దీపప్రజనులతో ప్రారంభం చేసి అమ్మవారి మూలమంత్ర హోమాలజులతో ప్రారంభించారు భక్తులు వేలాదిగా పాల్గొన్నారు ఆలయ ప్రధాన అర్చకులు సత్యం స్వామి వారి ఆధ్వర్యంలో వేదమూల మంత్ర హోమాదులు జరిగాయి..

## కేపిహెచ్బి పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన ర్యాలీ
### అంతర్జాతీయ మత్తు వ్యసన నిరోధక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ







**కూకట్‌పల్లి, జూన్ 26 (నవభూమి ప్రతినిధి):** అంతర్జాతీయ మత్తు వ్యసన నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం డ్రగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎంటి శాతవాహన నగర్ నుండి కేపీఎచ్‌బీ మెట్రో స్టేషన్ వరకు ఆస్పైర్ జూనియర్ కాలేజ్‌కు చెందిన 300 మంది విద్యార్థులతో కలసి ర్యాలీ కొనసాగింది. విద్యార్థుల్లో డ్రగ్స్ వలన కలిగే హానికర ప్రభావాలపై చైతన్యం పెంచే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహించామని ఎస్సై నరసింహ తెలిపారు. మత్తు పదార్థాల వాడకాన్ని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి భాగస్వాములవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో
# అంతర్జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవం








**హైదరాబాద్, జూన్ 26 (నవభూమి):** ల్యాప్ పబ్లిక్ స్కూల్ హుడా కాంప్లెక్స్ సరూర్ నగర్ నందు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజు కానిస్టేబుల్ రాజుని ఆహ్వానించి డాక్టర్ పద్మజా రెడ్డి సారథ్యంలో ఘనంగా మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని జరుపుకున్నారు.మత్తు పదార్థాలు సేవించడం వలన కలిగేటువంటి నష్టాలు గురించి జీవితంలో ఎదురయ్యే సమస్యల గురించి హెడ్ కానిస్టేబుల్ రాజు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. తెలిసి తెలియని వయసులో ఇటువంటి మాలికద్రవ్యాలకు అలవాటు పడే ప్రమాదం ఉందని వాటి నుంచి బయటపడడానికి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మాటలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు దూరం అవుతాయని విద్యార్థులు తెలియజేశారు నిర్వహించడం జరిగింది. కొన్ని జాగ్రత్తలు తెలియజేశారు ఎవరైనా మీ ముందర క్రైమ్ చేసినప్పుడు మీరు ఈ నెంబర్కు ఫోన్ చేయవచ్చు మీ ఫోన్ నంబర్ ఎవరికీ కనిపించదు, 1908 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వండిమత్తు పదార్థాల వాడకం ప్రమాదం – ఒక్కసారి చూద్దాం అనుకున్నారామీరు దానికి బానిస ఐపోయినట్లే. అది గ్రహించి మేల్కొనే లోపే కోలుకోలేని దుస్థితి దాపురిస్తుంది. శరీరాన్ని, మనసుని తాత్కాలికంగా పంప్ చేసినా శాశ్వతంగా నిర్వీర్యం, నిస్సత్తువకు గురిచేసి మానసికంగా కృంగదీసే గంజాయి, సింథటిక్ డ్రగ్స్ వాడటం మానేసి ధృఢమైన మనో ధైర్యాన్ని, ప్రశాంతతను సహజ సిద్దమైన మార్గాల్లో పొందాలి.పై నిషేధిత మాదకద్రవ్యాల వినియోగం, రవాణా సమాచారాన్ని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు ఫోన్ చేసి చెప్పండి.1908 కు ఫోన్ చేసినప్పుడు మీ ఫోన్ నంబర్ ఎవరికీ కనిపించదు. కేవలం మీరు చెప్పే సమాచారం మాత్రమే రికార్డ్ చేయబడుతుందని సంబంధిత అధికారులు చెప్పున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న శోభన్ బాబు శ్రీ ఇస్మాయిల్ గురుజీ పాల్గొన్నారు.

# టిజి పీజీ ఈసెట్ 2025 ఫలితాల విడుదల





**కూకట్‌పల్లి, జూన్ 26 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణా ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ (జెఎన్‌టీయూహెచ్) నిర్వహించిన తెలంగాణా పీజీఈసెట్ 2025 ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్ట రెడ్డి, యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ టీ. కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వర రావు కన్వీనర్ అరుణ కుమారి లు గురువారం విడుదల చేశారు. జూన్ 16 నుండి 19 వరకు హైదరాబాద్, వరంగల్ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 25,335 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 22,983 మంది హాజరయ్యారు. మొత్తం హాజరు శాతం 90.72 శాతం గా నమోదైంది. పరీక్ష నిర్వహణలో భాగంగా ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యర్థుల అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం విద్యా నిపుణులతో సమీక్షించి తుది కీ తయారు చేశారు. దానిని ఆధారంగా చేసుకొని అభ్యర్థుల సమాధాన పత్రాలతో సరిపోల్చి ఫలితాలను తయారు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్‌తో %ఫ్జ్ఞుం://ఇఒఇ.జున్రవఙ్.వ్రష్ప్రవ.ఫఎ.అఅ% వెబ్‌సైట్‌లో ఫలితాలు పొందవచ్చన్నారు ఫలితాల్లో హాల్ టికెట్ నంబర్, పేరు, పరీక్ష పేపర్, మార్కులు, ర్యాంక్, అర్హత వివరాలు పొందుపరిచినట్లు చెప్పారు.హైదరాబాద్‌లో 19, వరంగల్‌లో 6 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. హైదరాబాద్‌లో 20,984 మంది నమోదు చేసుకోగా, 18,946 మంది హాజరయ్యారు. వరంగల్‌లో 4,351 మంది నమోదు చేసుకోగా, 4,037 మంది హాజరయ్యారు.ప్రతి సబ్జెక్టులో టాపర్‌గా నిలిచిన ముగ్గురు అభ్యర్థుల వివరాలు, హాజరు గణాంకాలు, సమగ్ర ఫలితాలను పాస్‌వర్డ్‌తో రక్షితంగా ఉన్న సీడీలో అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు.

# సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఆమ్నిటెక్ ఇంజినీరింగ్ లిమిటెడ్

**హైదరాబాద్ 26, జూన్ (నవభూమి):**ప్రెసిషన్–ఇంజినీర్డ్ పరికరాల తయారీ సంస్థ ఆమ్నిటెక్ ఇంజినీరింగ్ తమ రూ. 850 కోట్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి (ఐపీవో) సంబంధించి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. తాజాగా షేర్ల జారీ మరియు ఆఫర్ ఫర్ సేల్ విధానంలో (ఓఎఫ్‌ఎస్) ప్రమోటర్లు షేర్లను విక్రయించడం రూపంలో ఈ ఐపీవో ఉంటుంది. రూ. 520 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా ప్రమోటర్ ఉదయ్ కుమార్ అరుణ్ కుమార్ పరేఖ్ రూ. 330 కోట్ల విలువ చేసే షేర్లను ఓఎఫ్‌ఎస్ కింద విక్రయించనున్నారు. ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ కింద రూ. 104 కోట్లు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది. ఇది విజయవంతమైతే, తాజాగా జారీ చేసే షేర్ల పరిమాణం తగ్గుతుంది. కొత్తగా షేర్ల జారీ ద్వారా సమీకరించే నిధులను రుణాల చెల్లింపు, కొత్తగా రెండు తయారీ ప్లాంట్ల ఏర్పాటు, మూలధన వ్యయాల అవసరాలు, ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో షేర్లు లిస్ట్ చేయబడతాయి. ఓమ్నిటెక్ ఇంజినీరింగ్ సంస్థ అత్యంత నైపుణ్యంతో కూడిన ఇంజినీరింగ్ కాంపొనెంట్లను తయారు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఖాతాదారులకు సరఫరా చేస్తోంది. ఇవి ఇంధనం, మోషన్ కంట్రోల్ %ఁ% ఆటోమేషన్, ఇండస్ట్రియల్ ఎక్విప్‌మెంట్ సిస్టమ్స్ మరియు ఇతరత్రా పారిశ్రామిక అవసరాల కోసం ఉపయోగించబడుతున్నాయి. హాలీబర్టన్ ఎనర్జీ సర్వీసెస్, సుజ్లాన్, ఓష్‌కోష్ ఏరోటెక్, వెదర్‌ఫోర్డ్, లఫ్కిన్ ఇండస్ట్రీస్, ఆయిల్‌గేర్, డొనాల్డ్‌సన్ కంపెనీ, ఫుష్ ఇండస్ట్రీస్, భారత్ ఏరోస్పేస్ మెటల్స్ వంటి ప్రముఖ సంస్థలు, ఈ కంపెనీకి క్లయింట్లుగా ఉన్నాయి. అమెరికా, యూఏఈ, జర్మనీ, బల్గేరియా, స్వీడన్ తదితర 22 దేశాల్లోని 220 పైచిలుకు కస్టమర్లకు కంపెనీ తమ ఉత్పత్తులను సరఫరా చేసింది. ఈ ఇష్యూకి ఈక్విరస్ క్యాపిటల్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా, ఎంయూఎఫ్జీ ఇన్‌టైమ్ ఇండియా (గతంలో లింక్ ఇన్‌టైమ్ ఇండియా) రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తోంది.

# సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం
## మందుముల పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్-నవ భూమి:**సీఎం ఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎలిమేటి ప్రమీల రూ,60 వేలు,భవాని రూ60 వేలు,భిక్షపతి రూ,55 వేలు,శైలజ రూ,45 వేలు మోహన్ క్రాంతి రూ,60 వేలు,శాంతమ్మ రూ,60 వేలు,ఎం,డి సాదిక్ రూ,60 వేలు, చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈకార్యక్రమంలో మీర్‌పేట్, హెచ్ బీ కాలనీ డివిజన్ అధ్యక్షులు పోలేపాక,అంజయ్య,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కాప్రా సాయి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంపల్లి బాలరాజు,అల్లూరయ్య, విట్టల్ నాయక్, పసుల లుకాస్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారం అరుణ్, సల్ల ప్రభాకర్ రెడ్డి,నెమలి అనిల్,కిషోర్,వంశీ,సర్వరాజ్, ముత్యాల నరేష్,రఘు, సురేష్ గుప్త, వెంకట్ గౌడ్,సురేశ్ గౌడ్,రాములు,కాంగ్రెస్,నాయకులు పాల్గొ న్నారు,

# కార్మికుల అడ్డాల్లో జేఏస్టీయూసీ ప్రచారం



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 26:**జై స్వరాజ్ పార్టీ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని కార్మికుల అడ్డాల్లో భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల మహా ధర్నా ప్రచార కార్యక్రమం ముమ్మరం చేసింది. భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్లు, అసంఘటిత కార్మికుల ప్రతి ఒక్కర్ని కలుస్తూ కరపత్రం పంచుతూ హక్కుల కోసం జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని జేఎస్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్లోని మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీ ఇందిరా నగర్ సెంటర్, ఇతర ప్రాంతాల్లో గురువారం మహాధర్నా కరపత్రాన్ని పంచారు. భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని, కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్ పేర్కొన్నారు. భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులు శ్రమ దోపిడికీ గురవుతున్నారని, వారికి చట్టాలు ఉపయోగపడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల మహాధర్నా జూలై 24న హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద జరుగుతుందని, ఈ ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి హక్కులు సాధించుకోవాలని ఆయన కోరారు. 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి లేబర్ కార్డులు కొనసాగించాలని, 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు 5 వేల రూపాయల ఫించన్ ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు నెలలో కనీసం పది రోజుల పని దినాలు కల్పించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సహజ మరణాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్లతో హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాకు మౌలాలి హౌసింగ్ బోర్డు పెయింటర్స్ అసోసియేషన్ కమిటీ మద్దతు ప్రకటించిందని, కమిటీ అధ్యక్షుడు గూడెం భిక్షపతి, ప్రధాన కార్యదర్శి గంధమల్ల మోహన్ బాబు తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇతర కార్మిక సంఘాలు సంఘీభావం తెలపడంతో పాటు ధర్నాలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఎస్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, 4వ డివిజన్ ప్రధాన కార్యదర్శి తప్పెట్ల జయరాజ్, ప్రచార కార్యదర్శి గూడెం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

- ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతోనే రుణపడి ఉంది గడ్డం శేఖర్ యాదవ్
- ప్రతి ఒక్కరికి రైతు భరోసా పడడంతో రైతులు ఆనందం వ్యక్తం






**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి:** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ స్టార్ట్ దగ్గర మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతం ఎన్నికలలో ఎలాంటి హామీలు చేసిన హామీలను నెరవేశ దిశగా అమలు చేస్తున్నాడు రైతులకు రైతు భరోసా వేయడంతో ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారికి రాష్ట్రం తరపున రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు వ్యక్తం చేస్తున్నామని అన్నారు. హామీలను నెరవేర్చే కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఎప్పుడు వదలవేరని ఇప్పటివరకు 6 గారెంటీ పథకాలలో విద్యుత్ గాని బస్సు సౌకర్యం గాని రుణమాఫీ గాని కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఏర్పాటు చేయడంతో ప్రజలు కూడా ఎంతో ఆనందం చేస్తున్నారని ఏ ప్రభుత్వం చేయని ఈ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని ఇచ్చిన ఆరోగ్య అంటీలలో ప్రజలకు హామీలను నెరవేర్చుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ఎల్లప్పుడూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఎస్సీ సేల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్పల్లి నరేందర్ డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ నాయకురాలు సులోచన అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జీ తెలుగులో సూపర్ హిట్ సినిమా 'తండేల్'




**కరీంనగర్, 26 జూన్ (నవభూమి):** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్లో ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీ 'తండేల్' ని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చక్కని ప్రేమకథ 'తండేల్' ఈ ఆదివారం (జూన్ 29) సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో మాత్రమే! చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన 'తండేల్' సినిమా ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్పై రూపొందింది. ఈ సినిమా 2018లో శ్రీకాకుళం చేపల వేటగాళ్ల జీవితాల్లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. మనసుని హత్తుకునే ప్రేమకథతోపాటు యాక్షన్, దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా కథ రాజు (నాగ చైతన్య) అనే చేపల వేటగాడు, అతని బాల్య స్నేహితురాలు సత్య (సాయి పల్లవి) జీవితాలతో ముడిపడి ఉంటుంది. ఒక భయంకర తుఫాను కారణంగా రాజు వెళ్లిన బోటు విదేశీ జలాల్లోకి చేరడంతో అతను పాకిస్థాన్ అధికారుల చేతిలో బందీ అవుతాడు. పాకిస్థాన్ నుంచి రాజు ఎలా తిరిగి వచ్చాడు? రాజుని విడిపించడానికి సత్య ఏం చేసింది? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే 'తండేల్' సినిమా చూడాల్సిందే!ఈ సినిమాలో నాగ చైతన్య తన కెరీర్లోనే అత్యుత్తమ నటనను ప్రదర్శించగా, సాయి పల్లవి నటన ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ప్రధానపాత్రల్లో నటించగా, పృథ్వీరాజ్, కల్పలత, కరుణాకరన్ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ ఆదివారం ప్రసారమయ్యే 'తండేల్' సినిమాని కుటుంబసమేతంగా మీ జీ తెలుగు వేదికగా తప్పకుండా చూడండి! అంతేకాదు, జీ తెలుగు తన ప్రేక్షకులకు అదిరిపోయే బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పిస్తోంది. తండేల్ మూవీ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సందర్భంగా రేడియో సిటీతో కలిసి 'జీ తెలుగు-రేడియో సిటీ తండేల్ కాంటెస్ట్'ని రన్ చేయబోతోంది. శ్రోతలు ఈ కాంటెస్ట్లో పాల్గొనాలంటే సాయంత్రం జూన్ 24 నుండి 28 వరకు సాయంత్రం 7 నుంచి 8 గంటల సమయంలో రేడియో సిటీలో తండేల్ సినిమా గురించి ఆర్జే అడిగే ప్రశ్నలకు 9586060601 వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపించాలి. ఈ కాంటెస్ట్లో గెలుపొందిన విజేతలను జూన్ 29న సాయంత్రం 6 గంటల నుంచి తండేల్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ పోటీలో పాల్గొనండి, అదిరిపోయే బహుమతులు గెలుచుకోండి!

## డ్రగ్స్ మాదకద్రవ్యాలను వ్యతిరేకించండి

# దేశ అభివృద్ధి కోసం ఆలోచించండి

- విద్యార్థులకు సూచనలు చేసిన శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్
- విద్యార్థుల ఆలోచనపై దేశ అభివృద్ధి సాధ్యం
- శంషాబాద్ విద్యార్థులతో డ్రగ్స్ అవగాహన సదస్సు భారీ ర్యాలీ







**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్జిఐ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో శంషాబాద్ విద్యార్థుల తో కలిసి ప్రపంచం మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు నో డ్రగ్స్ అంటూ విద్యార్థులు ఫ్లెక్సీ కార్డులను పట్టుకొని నినాదాలు చెబుతూ ర్యాలీ తీశారు. శంషాబాద్ పట్టణంలో ర్యాలీ తో తిరుగుతూ విద్యార్థులు నినాదాలతో నో డ్రగ్స్ అంటూ తిరిగారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ తో పాటు అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నరేందర్ రెడ్డి ఆర్ జి ఐ పోలీస్ స్టేషన్ బాలరాజు పాల్గొన్నారు డిసిపి రాజేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలతో బానిస కాకుండా చదువు భవిష్యత్తుపై శ్రద్ధ వహించాలని అన్నారు నేటి బాలలే రేపటి పౌరులని కనుక యువకులు దేశ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతారు కాబట్టి డ్రగ్స్ వంటి పదార్థాల వైపు వెళ్లకుండా డ్రగ్స్ ను నివారించాలని అన్నారు డ్రగ్స్ నివారణ కోసం విద్యార్థులు టీచర్లు తల్లిదండ్రులు కమిటీ పెద్దలు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.

# యాక్సిస్ బ్యాంక్ కొత్తగా ఆవిష్కరించిన 'వేవ్ ఫార్చ్యూన్'

- నిరాటంకంగా చెల్లింపులు జరిపేందుకు బోట్, మాస్టర్‌కార్డ్‌తో జట్టు కట్టిన యాక్సిస్ బ్యాంక్
- సురక్షితంగా లావాదేవీలు జరిపేలా వేరబుల్ పేమెంట్స్‌లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం




**హైదరాబాద్, 26 జూన్ (నవభూమి):** భారత్‌లో ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, భారతదేశపు నంబర్ వన్ వేరబుల్ బ్రాండ్ బోట్ (బీఓఏటీ) పేమెంట్స్ విభాగంలో గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజమైన మాస్టర్‌కార్డ్‌తో జట్టు కట్టినట్లు వెల్లడించింది. కొత్తగా ప్రవేశపెట్టిన అధునాతన స్మార్ట్‌వాచ్ 'వేవ్ ఫార్చ్యూన్' ద్వారా నిరాటంకంగా ట్యాప్ పే ఎన్ఎఫ్‌సీ ఆధారిత చెల్లింపులు జరిపేందుకు ఇది ఉపయోగపడనుంది. దీని ధర రూ. 3,299గా (ప్రత్యేక ఆఫర్ల సందర్భంగా రూ. 2,599) ఉంటుంది. మాస్టర్‌కార్డ్ టోకెనైజేషన్ టెక్నాలజీ దన్ను మరియు ట్యాపీ టెక్నాలజీస్ పటిష్టమైన టోకెన్ రిక్వెస్టర్ మౌలిక సదుపాయాల తోడ్పాటుతో ఈ ఫీచర్ అనేది కార్డ్ పిన్ ఎంటర్ చేయకుండా, వేగవంతంగా మరియు సురక్షితంగా పీ ఓ ఎస్ డివైజ్‌పై రూ. 5,000 వరకు సింగిల్-స్టెప్ పేమెంట్ చేసేందుకు ఉపయోగపడుతుంది. మాస్టర్‌కార్డ్ దన్నుతో ఈ పేమెంట్ వ్యవస్థ అనేది యూజర్లు, వేగవంతంగా, నిరాటంకంగా లావాదేవీలు జరిపేందుకు, తమ కార్డులను సురక్షితంగా స్మార్ట్‌వాచీల స్ట్రాప్‌లో టోకెనైజ్ చేసుకునేందుకు, స్టోర్ చేసుకునేందుకు తోడ్పడుతుంది. మాస్టర్‌కార్డ్, వీసా నెట్‌వర్క్‌లలోని యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్, డెబిట్‌కార్డ్‌హోల్డర్లు, వేవ్ ఫార్చ్యూన్ స్మార్ట్‌వాచ్‌తో చెల్లింపులు జరిపేటప్పుడు తమ లింక్డ్ కార్డ్ యొక్క రివార్డులను, బెనిఫిట్స్‌ను ఆస్వాదించడాన్ని కొనసాగించవచ్చు.

"కస్టమర్లకు వినూత్నమైన, సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ అందించేందుకు యాక్సిస్ బ్యాంక్ ఎల్లప్పుడూ ఆవిష్కరణల ఆధారిత భాగస్వామ్యాలను కుదుర్చుకోవడంపై దృష్టి పెడుతుంటుంది. ఈ క్రమంలోనే నిరాటంకంగా, కాంటాక్ట్‌రహితమైన విధంగా చెల్లింపులు జరిపేందుకు వెసులుబాటు కల్పించేలా బోట్‌తో జట్టు కట్టడం మాకు సంతోషకరమైన విషయం. టోకెనైజ్డ్ కాంటాక్ట్‌రహిత పేమెంట్లలో మాకున్న అనుభవంతో తీర్చిదిద్దిన అధునాతనమైన 'వేవ్ ఫార్చ్యూన్' స్మార్ట్‌వాచీ, యూజర్లకు అత్యంత సురక్షితమైన, వేగవంతమైన, సౌకర్యవంతమైన పేమెంట్ అనుభూతిని అందించేందుకు తోడ్పడుతుంది" అని యాక్సిస్ బ్యాంక్ ప్రెసిడెంట్ హెడ్ (కార్డ్స్, పేమెంట్స్, వెల్త్ మేనేజ్‌మెంట్) అర్నికా దీక్షిత్ తెలిపారు.

"సమీప భవిష్యత్తులో చెల్లింపులనేవి సైగల ఆధారితమైనవిగా, మన రోజువారీ రొటీన్‌లో భాగంగా, సులభతరమైన లావాదేవీలుగా ఉండబోతున్నాయి. వేరబుల్ డివైజ్‌లు ఏ రూపంలోనివైనా, ఈ పరిణామక్రమంలో కీలక పాత్ర పోషిస్తాయి. సత్వరమైన, సురక్షితమైన పేమెంట్ అనుభూతులను అందిస్తాయి. వ్యాపారాల భవిష్యత్ స్వరూపాన్ని తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్న మాస్టర్‌కార్డ్, టోకెనేజేషన్ ఎనేబుల్డ్ స్మార్ట్‌వాచ్‌తో యూజర్లు తమ క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులు జరపడంలో సాధికారత పొందేందుకు తోడ్పడుతుంది" అని మాస్టర్‌కార్డ్ డివిజన్ ప్రెసిడెంట్ (దక్షిణాసియా) గౌతమ్ అగర్వాల్ తెలిపారు.

అనుబంధం:వేవ్ ఫార్చ్యూన్ స్మార్ట్‌వాచ్ అదనపు ప్రత్యేకతలు:

కాంటాక్ట్‌రహిత చెల్లింపు సదుపాయంతో పాటు, జిమ్ కావచ్చు లేదా ప్రయాణిస్తున్నప్పుడు కావచ్చు లేదా వ్యాపార పనుల్లో ఉన్నప్పుడు కావచ్చు యూజర్లు ఎల్లప్పుడు కనెక్టెడ్‌గా, స్టైలిష్‌గా, ప్రొడక్టివ్‌గా ఉండేలా చూసేందుకు వేవ్ ఫార్చ్యూన్ స్మార్ట్‌వాచ్ రూపొందించబడింది. ఇది సురక్షితమైన, ఆన్-ది-గో చెల్లింపుల సదుపాయాన్ని మణికట్టు మీదికి చేరుస్తుంది. సౌకర్యాన్ని, కొత్త ఆవిష్కరణలను మేళవించి, లైఫ్‌స్టయిల్ ఆధారిత వేరబుల్స్‌ను రూపొందించాలన్న బోట్ విజన్‌ను ప్రతిఫలిస్తుంది.

# నల్లపోచమ్మ దేవాలయం భూమిని కాపాడండి

- ఎస్సీ అర్వమాల దళిత కులాలను వ్యతిరేకిస్తూ దౌర్జన్యంతో దేవాలయ భూమిని ఆక్రమిస్తున్న కాలనీ వాసులు..
- గత 300 సంవత్సరాల నుండి (అర్వమాల) మా పూర్వీకులు దైవ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు..
- సర్వే నెంబరు 564, 478 అండ్ 214 భూమి లో అర్వపోచమ్మ, నల్లపోచమ్మ దేవాలయం

అధ్యక్షుడు జి. గణేష్, నల్లపోచమ్మ దేవాలయం (అర్వమాల)



**దమ్మాయిగూడ, జూన్ 26,(నవభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో సఫారీ ఎంక్లేవ్, స్నేహపూరి కాలనీ మధ్యలో సర్వే నెంబరు 564, 478 అండ్ 214 లలో భూమి పూర్తి విస్తరణ 361 చదరపు గజాల్లో ఉన్న ప్రాంగణంలో అర్వపోచమ్మ, నల్లపోచమ్మ దేవాలయంగా పిలవబడుతున్న ఈ దేవాలయం చరిత్ర గత 300 సంవత్సరాల నుండి (అర్వమాల) మా పూర్వీకులు దైవసేవ కార్యక్ర మాలు చేసుకొంటూ వస్తున్నారు. ఈ దేవాలయం పరిధిలో ఎదురుగా ఉన్న ఖాళీ స్థలమును స్నేహపూరి కాలనీవాసులు కులం పేరుతో దూషిస్తూ అక్రమంగా దురాక్రమణంతో స్వాధీనం చేసుకుంటున్నారని ఫిర్యాదు చేయడం జరిగింది. మా పూర్వీకులు కాలంనాటి ఈ దేవాలయం వారసత్వంగా భక్తి శ్రద్ధలతో సంక్రమిస్తూ వస్తున్నాం. గత కాలం నుంచి 2025 సంవత్సరం వరకు అమ్మవారి దీవేనల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని ముందు చూపుతో వచ్చిపోయే భక్తులకు మౌలిక సదుపాయాలు అందించాలనే తలంపుతో దేవాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలమును 2006 - 2007 సంవత్సరంలో ఎదురుగా ఉన్న స్నేహపూరి కాలనీ బిల్డర్ ద్వారా అనుమతి తీసుకుని ఈస్ట్ ఫేసింగ్ లో ఎంట్రన్స్ గేటును అమర్చి పెట్టి సాధీనంలో ఉంటూ వస్తున్నాం. 2023 సంవత్సరంలో ఈ విషయం మేరకు సివిల్ కోర్టులో స్నేహపూరీ కాలనీ వాసులపై సివిల్ కేసు ఫైల్ చేసి ఐ ఏ నెంబర్ 590/2023 ఓఎస్ నెంబర్: 679/2023 సెప్టెంబర్ 15, 2023 రోజున ఇంజక్షన్ ఆర్డర్ కోర్టు ద్వారా తీసుకొని కబ్జాలో ఉన్నామని తెలిసి కూడా అప్పనంగా దేవాలయ భూమిని స్నేహపూరీ కాలనీ వాసులు మా పొజిషన్లో ఉన్న భూమి అక్రమంగా ఆక్రమించుకున్నటుకు దౌర్జన్యంతో దాడికి దిగుతూ భూకబ్జా చేసారు. తిరిగి అడ్డు వచ్చిన దేవాలయ ముఖ్య కార్యనిర్వాకుడైన జి. గణేష్ పై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీస్ డిపార్ట్మెంట్ వారి పూజారి రజిని, ఉమాదేవి పై దాడి చేస్తూ అక్రమ కేసులు పెట్టి నానా బూతు మాటలు తిడుతూ అవమానిస్తూ దళిత కులం అంటూ వారినీ హీరోగా చూస్తున్నారు. ఈ విషయంలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో అడ్మిన్ ఎస్సై మహమ్మద్ ఇద్రీస్ అలీ కులం పేరుతో చాలా ఇబ్బందికి గురి చేస్తున్నారని దయచేసి తక్షణమే ఈ దేవాలయం భూమిని, మమ్మల్ని కాపాడవలసిందిగా చర్యలు తీసుకోగలరని కంప్లైట్ చేయడం జరిగింది. ఈ నల్లపోచం దేవాలయం భూమిని కాపాడుతూ స్నేహపూరి కాలనీ వాసులు నుంచి మాకు ప్రాణ హాని నుంచి కాపాడాలని నల్లపోచమ్మ దేవాలయం అధ్యక్షుడు జి. గణేష్, దేవాలయ కమిటీ కార్యవర్గం వేడుకున్నారు.

# కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్

- పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే
- సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల విజయవంతానికి విరాళాల సేకరణ
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్.బోస్,సీపీఐ




**ఉప్పల్ -నవభూమి:** దేశంలో కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ చేపట్టిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ అన్నారు.కుత్బుల్లాపూర్ లో ఆగస్టు 19-22 వరకు జరగనున్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సీపీఐ ఉప్పల్ మండల సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ లో మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలను పంచుతూ విరివిగా విరాళాలను సేకరించారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్రం ఎంతోమందిని పాశవికంగా హత్య చేస్తున్నదని అన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశంలోని సహజ వనరులను కట్టబెట్టేందుకు, అడవులను వారికి అప్పగించేందుకు మావోయిస్టులను,గిరిజనులను లేకుండా చేసేందుకే ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒకవైపున మావోయిస్టులు తాము చర్చలకు సిద్ధం అని ప్రకటించినా, లొంగిపోతున్నా వారిని చంపడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి మావోయిస్టులను దేశంలో లేకుండా చేస్తామని చెప్పడం ఫ్యూడల్, ఫాసిజం, హంతకుల మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలకు జరపాలని బోస్ డిమాండ్ చేశారు. మరోవైపు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి నిర్వీర్యం చేయడం కోసం కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ శక్తులకు దారాధత్తం చేస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలకు వంతపాడుతూ పేదల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు వేలకోట్ల రూపాయల రాయితీ కల్పించి పేదలపై మాత్రం పెనుభారాలు మోపుతున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో ప్రధాని మోడీ పావుగా మారాడాని, అమెరికాలో మన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా మోడీ మాట్లాడడం లేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని,అందుకే ప్రజలు కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని అన్నారు. ఎప్పటికైనా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని, భవిష్యత్తులో ప్రజల పక్షాన మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి,సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి.సత్య ప్రసాద్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ నియోజకవర్గ నేతలు శేఖర్,గిరిబాబు,అజీమ్ పాషా,సమీర్,ప్రీతం,వికాస్, సంజు,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో బోనాల కోసం వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- అధికారుల కోఆర్డినేషన్ సమావేశంలో కార్పొరేటర్ విజ్ఞప్తి



**మల్కాజిగిరి -నవభూమి ప్రతినిధి :**మల్కాజిగిరి లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ విజ్ఞప్తి చేశారు. గురువారం శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జూలై 20 ,21 వ తేదీల్లో జరుగనున్న బోనాల జాతర సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న బోనాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేందుకు అధికారులు సహకరించాలని ఆయన కోరారు.

# రైతుబంధు అందజేతకు కృతజ్ఞతగా సీఎం రేవంత్‌కు పాలాభిషేకం

## రామకృష్ణ వెల్ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌కు అభినందనలు



**కూకట్‌పల్లి, జూన్ 25 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయానికి రైతులకు రైతుబంధు రైతు భరోసా నిధులు విడుదల చేయడాన్ని పురస్కరించుకొని, రామకృష్ణ వెల్ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు బిడ్డ పురందర్ రెడ్డి, ఆర్. రామచంద్ర రావు, సంజీవరెడ్డి పాల్గొని పాలాభిషేకం చేసి ముఖ్యమంత్రి పై ప్రశంసలు కురిపించారు. రైతులకు సంవత్సరానికి రూ. 12,000 చొప్పున అందించేలా రైతుబంధు భరోసా మొత్తాన్ని రూ. 2,000 పెంచినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వరి నాట్లకు ముందే రైతులకు నిధులు అందించడమే కాకుండా, గడువు మించకుండా పంపిణీ చేయడం అభినందనీయం అని వారు పేర్కొన్నారు. పాలమూరు ముద్దుబిడ్డగా రాష్ట్రానికి దిశానిర్దేశం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రతి ఏడాది ఇదే విధంగా రైతులకు అండగా నిలవాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో తాండవ కృష్ణ, జి. ప్రసాద్, మూర్తి, లింగయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్వరరావు, కిషోర్, పురుషోత్తం, భాస్కర్, నాగేశ్వరరావు, శ్రీను, చల్లారావు, సూర్యనారాయణ, వేణు, నరేందర్ రెడ్డి, రిత్విక్, రాఘవేందర్, రవికుమార్ష తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఉప్పల్ -నవభూమి:** ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టు సురేష్ కుటుంబానికీ నాచారం బిఆర్ఎస్ నాయకుడు సాయి జన్ శేఖర్ అండగా నిలిచారు. ఇటీవల ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభలో పాల్గొన్న సాయిజన్ శేఖర్ జర్నలిస్టు సురేష్ కుటుంబానికి కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు సభాముఖంగా ప్రకటించారు. ఈ మేరకు ఆయన గురువారం ఉప్పల్ ఈస్ట్ కళ్యాణపురిలోని జర్నలిస్ట్ సురేష్ ఇంటికి వచ్చి ఆయన సతీమణి మమతకు రూ. 20 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి,ఆరోగ్య భద్రతలకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్‌పల్లి, జూన్ 25 (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 124వ డివిజన్ ఆల్విన్ కాలనీ సాయినగర్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు మంగళవారం సందర్శించారు. బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తుల సౌకర్యార్థం ఆలయంలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సురభి రమేష్ రావు, సుబ్బారెడ్డి, పవన్ కుమార్ చర్యలు, మాధవ రెడ్డి, సాయి గౌడ్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.





### జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో

# కార్పొరేటర్ గీతా ప్రవీణ్ సమీక్ష



**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ హరిలాల్, డిఈ వెన్నెల గౌడ్,ఏఈ రాధిక తో జిహెచ్ఎంసి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ,డివిజన్ లోనీ మూడు కోట్ల నిధులతో చేపడుతున్న మోడల్ గ్రేవీ యార్డ్ పనులు నత్త నడకన నడుస్తున్నాయని,బ్యాంక్ కాలనీలో 70 లక్షలతో వ్యయంతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు సాగటం లేదని,డివిజన్లో సాంక్షన్ అయ్యి కూడా ప్రారంభం కానీ పనులను కాంట్రాక్టర్లతో త్వరతగతిన ప్రారంభించాల్సిందిగా, లేనియెడల పనులు చేపట్టని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాల్సిందిగా అదేవిధంగా శాంక్షన్ అయి వచ్చిన పనులను వెనువెంటనే టెండర్లు పిలిపించి పనులు మొదలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, ఈఈ హరిలాల్ని కోరడం జరిగింది.

అదేవిధంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం జిహెచ్ఎంసి కమిషనర్ జోనల్ కమిషనర్ల ద్వారా ఎనో నిధులు శాంక్షన్ చేస్తున్నారని వాటిని వెంటనే టెండర్లు పిలిచి పనులను ప్రారంభించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈఈ హరిలాల్ మాట్లాడుతూ తప్పకుండా నత్తనడకన నడుస్తున్న పనులు డిఇ,ఏఈ లతో పర్యవేక్షించి పనులు త్వరత గతిన పూర్తయ్యే విధంగా, కొత్తగా శాంక్షన్ అయిన పనులన్నిటికీ వెనువెంటనే టెండర్లు పిలిచే విధంగా అన్ని చర్యలు చేపడతానని,పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్లపై కూడా తప్పకుండా నోటీసులు జారీ చేస్తానని స్పందించని కాంట్రాక్టర్లపై చర్యలు చేపడతానని అన్నారు.

## మున్నూరు కాపు జిల్లా కార్యదర్శిగా పోతుల రాజేందర్

### పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలసిన సంఘం సభ్యులు



**కూకట్ పల్లి, జూన్ 25 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు (పటేల్) సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోతుల రాజేందర్ నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీని సంఘం సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పోతుల రాజేందర్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్యకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి, ఐక్యతకు అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతపంటి భూమయ్య, తెల్ల హరికృష్ణ, నాయుడు, శ్రీనివాస్, సత్యనారాయణ, చాట్ల రవి, అల్లం మహేష్, నిర్మల్ శ్రీనివాస్, సతీష్, ప్రవీణ్, కుమార్, శేఖర్, సుప్రీత్, వంశీ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. .

## పలు మీసేవ కేంద్రాల్లో తనిఖీలు



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని మీసేవ కేంద్రాల్లో నకిలీ ధ్రువపత్రాలు తయారు చేస్తున్నారని స్థానిక నాయకులు ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం స్థానిక తహసీల్దార్ తో కలిసి పలు మీసేవ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయా మీసేవ కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సర్టిఫికెట్లను జారీ చేస్తే చట్టరీత్యా నేరస్తులుగా గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలకు సంబంధించిన పలు నివేదికలను ఉన్నతాధికారులకు అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఈడిఎం అధికారి ఉదయ్, జిన్నారం తహసీల్దార్ దేవదాస్, డిప్యూటీ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ,జూనియర్ అసిస్టెంట్ ఉమామహేష్, మున్సిపల్ అధికారులు.రెవెన్యూ అధికారులు, మీసేవ కేంద్రాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## బొల్లారం మున్సిపాలిటీ నూతన కమిషనర్గా బి. కిషన్ బాధ్యతలు



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** బొల్లారం మున్సిపల్ కమిషనర్ గా బి.కిషన్ గురువారం నాడు భాధ్యతలు స్వీకరించారు. గతంలో సెక్రటేరియట్ లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి ఆయన కమిషనర్ గా పదోన్నతిపై బొల్లారం మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల నియమించబడ్డారు. ఇదిలా ఉండగా ఇటీవలే కమిషనర్ గా పదోన్నతి పొంది బొల్లారం కమిషనర్ గా పనిచేసిన పి. మధుసూదన్ రెడ్డి బదిలీపై కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో రిపోర్టు చేసారు. ఈ సందర్భంగా బొల్లారం మున్సిపల్ మాజీ కమీషనర్ మధుసూదన్ రెడ్డి వివిధ సెక్షన్ హెడ్ లు మరియు సిబ్బందితో కలిసి నూతన కమిషనర్ కి స్వాగతం పలికారు. గత ఐదు నెలల నుంచి బొల్లారం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించి అతి తక్కువ కాలంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించి బదిలీపై వెళ్లిన కమిషనర్ మధుసూదన్ రెడ్డికి నూతన కమిషనర్ బి. కిషన్ మున్సిపల్ సిబ్బందితో కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, ఏఈ కిష్టయ్య, రెవిన్యూ ఆఫీసర్ టి.నర్సింలు, సీనియర్ అకౌంటెంట్ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్ లు, సానిటరీ ఇన్స్పెక్టర్, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఈటల, వద్దేపల్లి

### భక్తి శ్రద్ధలతో గోల్కొండలో తొలి బోనం





**కూకట్ పల్లి, జూన్ 26 (నవభూమి ప్రతినిధి) :** ఆషాఢ మాసం ప్రారంభమైన సందర్భంగా గోల్కొండలోని శ్రీ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పిస్తూ వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వద్దేపల్లి రాజేశ్వరరావుతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దివ్య దర్శనం పొందారు. అనంతరం మాట్లాడిన ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. లష్కర్ బోనాల పేరుతో తెలంగాణ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, బస్తీలో ఆషాఢం-శ్రావణ మాసాల్లో బోనాలను అమ్మవారికి సమర్పిస్తూ పాడి పంటలు పుష్కలంగా పండాలని, కుటుంబం, రాష్ట్రం చల్లగా ఉండాలని భక్తులు ప్రార్థించటం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. అలాగే, బోనాల పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో జాతరను అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## భాజయుమో నేత భాస్కరరావుకు వద్దేపల్లి శుభాకాంక్షలు

### పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సన్మానించిన బీజేపీ రాష్ట్ర నేత



**కూకట్పల్లి, జూన్ 26, (నవభూమి ప్రతినిధి) :** భారతీయ జనతా యువమోర్చా (భాజయుమో) నాయకుడు, మూసాపేట్ వాసి భాస్కరరావు తన పుట్టినరోజు సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వద్దేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని కార్యాలయంలో భాస్కరరావు నేడు వద్దేపల్లిని సందర్శించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు ఆయనను శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో భాస్కరరావు మరింత ప్రజా సేవలో రాణించాలని ఆకాంక్షించారు.

### బైకు దొంగల అరెస్టు: వాహనాల స్వాధీనం

**కుత్బుల్లాపూర్ -జూన్ 26:(నవభూమి ప్రతినిధి )**దుండి గల్ పి.యస్ పరిధి బహదూర్ పల్లి చౌరస్తాలో వాహన తనిఖీలలో అనుమానాస్పదంగా తిరుగుతూ. పొంతన లేనిసమాదానాలు చెప్తున్న ముగ్గురు ని అదుపులోకి తీసుకొన్న విచారించి వారి వద్ద నుండి 9 తొమ్మిది ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించిన దుండిగల్ పోలీసులు.గత పదిహేను రోజులు గా బైకులు దొంగతనాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదు మేరకు ప్రత్యేక నిఘా పెట్టి వాహన తనీఖీలు చేపట్టినక్రైమ్ పోలీసులు. ఏ.సి.పి తెలిపిన వివరాల ప్రకారం జల్సాలకు అలవాటుపడి బైక్ దొంగతనాలకు పాల్ప దుతున్న ముగ్గురు నిందితులు జగద్గురి గుట్టకు చెందిన షేక్ ఫైసల్, షేక్ అబ్దుల్లా సతీష్ లనే నిందితులను అరెస్ట్ చేశామనివారి వద్ద నుండి 9 బైక్ లు ఇందులో బాలానగర్ పి.యస్ పరిధిలో 2 సూరారం పి.యస్ పరిధిలో 2, దుండిగల్ పి.యస్ పరిధిలో 5 ఐదు వాహనాలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు అలాగే ఈ కేసు లలోచాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న క్రైమ్ సిబ్బందికి అభినందనలు తెలిపిన మేడ్చల్ ఏ.సి.పి శంకర్ రెడ్డి..

# ప్రేమతో కూడిన కన్నీళ్లు పరివర్తన తెస్తాయి

## మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో విద్యార్థులకు హితవు పలికిన పోలీస్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి











**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:**విధ్యార్థులు, చిన్నారులు వారి వారి తల్లిదండ్రులకు ప్రేమతో పాదాభివందనం చేసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కన్నీళ్ళతో కూడిన ప్రార్థన చేసి మాదకద్రవ్యాల వ్యతిరేక సమాజంలో తమ పాత్ర పోషించాలని ఐడిఎ బొల్లారం పోలీసు ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి విధ్యార్థులకు హితవు పలికారు. మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా గురువారం బొల్లారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. సమాజం మారాలంటే మార్పు ఇంటి నుండే మొదలవ్వాలని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కన్నీళ్ళతో కూడిన ప్రార్థన చేసి ఇంట్లోనే మార్పు కు బీజం నాటాలని సూచించారు. కుటుంబ సభ్యులు మత్తుకు బానిసలు కాకుండా చేయడం వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా నిర్వహించిన వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులతో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోటీలో గెలిచిన 9 మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి తన స్వంత నగదు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీశ్ రావ్ కి పటాన్ చెరు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన గడీల శ్రీకాంత్ గౌడ్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:**రైతు భరోసా నిధులను పటాన్ చెరు రైతులకు ఇవ్వనందున పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో పటాన్ చెరు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్ రావ్ హెచ్చరించారు.హరీశ్ రావ్ హెచ్చరికతో ప్రభుత్వం దిగి వచ్చి పటాన్ చెరు రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమచేసింది. ఈ సందర్భంగా హరీశ్ రావ్ ని ఆయన నివాసంలో కలిసి పటాన్ చెరు రైతుల తరపున పటాన్ చెరు మాజీ జెడ్పీటీసి గడీల శ్రీకాంత్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేరాజ్ ఖాన్,ముత్తంగి గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ,బిఆర్ఎస్ నాయకులు కర్నోళ్ళ రవి,సురేష్,నాని,జోగు ధన్ రాజ్,షకీల్,సల్మాన్,దుర్గా సాయి,వసీం,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఐనోలు, రుద్రారం, రామేశ్వరం బండ గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి** తమ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నూతన మున్సిపాలిటీలలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం, ఐనోలు, రామేశ్వరం బండ, గ్రామాల ప్రజలు గురువారం సాయంత్రం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీల ద్వారా అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు పరిపాలన వికేంద్రీకరణ సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మరియు అవుతాయని పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రారం పీఏసీఎస్ చైర్మన్ పాండు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, శంకర్ రెడ్డి, మన్నె రాజు, రాజి రెడ్డి, బండి శంకర్, శంకర్ గౌడ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుని కలిసి ధన్యవాదాలు తెలియజేసిన జిన్నారం మండలం రైతులు



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు రైతు భరోసా జమా కావడంతో ఇందుకుగాను కృషి చెసిన మాజీ మంత్రి హరీష్ రావుని కలసి జిన్నారం మండలం రైతులు, మరియు పటాన్ చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధన్యవాదలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకుంటే ఔటర్ రింగ్ రోడ్డును దిగ్బంధిస్తామని శనివారం జిన్నారం రైతు ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు.ప్రభుత్వం దిగివచ్చి రైతుల ఖాతాలో రైతుభరోసా నిధులు విడుదల చేయడం జరిగింది.ఈ విషయంపై గురువారం జిన్నారం మండలం రైతులు, మరియు పటాన్ చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి హరీష్ రావ్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి ఆధర్ష్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్,గోవర్ధన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, సోమిరెడ్డి, రాములు యాదవ్, ఆంజనేయ యాదవ్,మాణిక్ యాదవ్, రాజేష్, ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ చారి, శివ రాజ్, ఆంజనేయులు, జనార్దన్, నరేందర్,సురేందర్ గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, కదీర్,నవీన్, రవీందర్, రామకృష్ణ,శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు, సతీష్,కృష్ణ గౌడ్, పమేష్ రెడ్డి, శాంత వర్మ రెడ్డి, అది నర్సింలు, నిఖిల్, రావుల ఆంజనేయులు,బ్రాహ్మందర్ గౌడ్, అనిల్, నర్సింగ్ రావు, అశోక్,మహేందర్, వేణు, గణేష్, కుమార్, గణేష్, యాదయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# 2 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఎంపిపిఎస్ పాఠశాల భవనం ప్రారంభం..

- పరిశ్రమల సహకారంతో పాఠశాలలకు నూతన భవనాలు
- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య.. ఆధునిక వసతులు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..









**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరించడంతోపాటు.. నాణ్యమైన విద్యను అందిస్తూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. విద్యారంగంలో చేపడుతున్న మార్పుల మూలంగా ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. నేటి తరం తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నెలకొని ఉన్న అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితులు కల్పించామని తెలిపారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి దత్తాత్రేయ నగర్ కాలనీలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అధిక శాతం నిరుపేద మధ్య తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వారందరికీ కార్పోరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ఆధునిక వసతులతో నూతన పాఠశాల భవనాలను నిర్మించడంతోపాటు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.. నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరులో కేజీ నుండి పీజీ వరకు అన్ని వసతులతో ప్రభుత్వ విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చిత్తశుద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు రాబట్టాలని కోరారు. నియోజకవర్గంలో నూతన పాఠశాలల భవనాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న గ్లాండ్ ఫార్మ పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సిఎస్ఆర్ హెడ్ రఘురామన్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్, ప్రభాకర్, పిఏసిఎస్ చైర్మన్లు పాండు, బిక్షపతి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, నాయకులు మేరాజ్ ఖాన్, రామకృష్ణ, అంజాద్, ఆబేద్, పరిశ్రమ ప్రతినిధులు సుజాత, చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిని గౌరవించాలి
# దేశ భవిష్యత్తు కాపాడాలి

**◆ ట్రస్మా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, ట్రస్మా జాతీయ సలహాదారు, ప్రముఖ విద్యావేత్త డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి**

**హైదరాబాద్-నవభూమి:**"ఈ విధంగా ఉపాధ్యాయుల్ని నిర్లక్ష్యం చేస్తూ పోతే, రానున్న రోజుల్లో ఎవరూ ఈ గొప్ప వృత్తిని ఎంచుకోరని స్పష్టంగా చెప్పగలం. విద్య వ్యవస్థకు మూల స్తంభంగా ఉన్న ఉపాధ్యాయుని స్థానం, గౌరవం, భద్రత పట్ల ప్రభుత్వం సమాజం తక్షణంగా స్పందించాలి," అని TRSMA రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సాదుల మధుసూదన్ తెలిపారు.

ఈ సందర్భంగా TRSMA జాతీయ సలహాదారు, ప్రముఖ విద్యావేత్త మరియు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ (దిల్సుఖ్‌నగర్, హైదరాబాద్) ఛైర్మన్ డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుల సంక్షేమాన్ని అత్యవసరంగా పరిగణించాల్సిన అవసరం ఉందని అన్నారు.

చరిత్రలోనూ అదే పరిస్థితి – నేటికీ కొనసాగుతూనే ఉంది

బ్రిటిష్ యుగంలో విలియం అడం, మున్రో చేసిన నివేదికల్లోనూ ఉపాధ్యాయుల జీతాలు కేవలం 6–7 రూపాయలే ఉండేవని, గుడిసెల్లో, గుడుల్లో, మైదానాల్లో పాఠాలు చెబుతుండేవారని పేర్కొనబడింది.

"ఆ కాలంలో ఉన్న అవమానకర స్థితి ఇప్పటికీ మన దేశంలోని అనేక ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతుండడం బాధాకరం. ఉపాధ్యాయుడు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నా ఆయన్ను గౌరవించట్లేదు, ఆదరించట్లేదు" అని డా. గోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

నేటి ఉపాధ్యాయుల దుస్థితి – ఉదాహరణలు

చాలామంది ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు నెలజీతం ?5,000%–10,000 మధ్యే.

PF, ESI, గ్రాచ్యుటీ, ఆరోగ్య బీమా వంటి మౌలిక సదుపాయాలు లేవు.

శిక్షణలు లేకపోవడం, వృత్తిగౌరవం లేకపోవడం వల్ల నిరుత్సాహం, ఒత్తిడి ఎక్కువ.

అనుభవజ్ఞులెవ్వరూ వృత్తిలో కొనసాగటం లేదు – యువత ఈ వృత్తికి దూరమవుతోంది.

**ముఖ్యమైన డిమాండ్లు-సూచనలు:**

1. ? కనిష్ట ఉపాధ్యాయ జీతం ?30,000/- నిర్దేశించాలి.
2. ? వెల్ఫేర్ లాభాలు తప్పనిసరి:
   • PF, ESI, గ్రాచ్యుటీ, ఆరోగ్య బీమా
   ఉపాధ్యాయుల పిల్లలకు రాయితీ విద్య
   Teacher Welfare Fund ఏర్పాటవ్వాలి
3. Teacher Dignity Score - ఉపాధ్యాయ గౌరవ సూచిక ఏర్పాటు
4. NEP 2020 ఆధారంగా శిక్షణలు, అంతర్జాతీయ ప్రమాణాలతో నైపుణ్య అభివృద్ధి
5. గ్రీవెన్స్ సెల్స్ – మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి
6. పదోన్నతులు, అవార్డులు, కెరీర్ పెరుగుదల – విశ్రాంతి ముందు గౌరవం

**తుదిచ్చే సందేశం:**

"ఉపాధ్యాయుడు దాత కాదూ – దేశ నిర్మాణానికి శిల్పి.

ఈ రోజు అతడిని కాపాడలేకపోతే, రేపటి భారతదేశాన్ని మిగిల్చే నైతిక హక్కు మనకు ఉండదు." డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తిని చివరి ఎంపికగా కాకుండా, మొదటి ప్రాధాన్యంగా మార్చాలి విజ్ఞప్తి చేశారు.




# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్
# కళాశాలలకు భూమి కేటాయింపులు చేయండి

**◆ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి**

పటాన్ చెరు నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం సంగారెడ్డిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు.

ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇటీవల 200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. స్కూల్ ఏర్పాటు కోసం పటాన్ చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తోపాటు పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత భవనం కోసం ఇదే సర్వే నంబర్ లో భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికే పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం తాత్కాలిక ప్రాతిపదికన పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు.

ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సహకార సంఘాలు ఆర్థిక పురోగతి సాధించాలి

**◆ డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య**

**◆ తుర్కయంజాల్‌లో జిల్లా సహకార సంఘం మహాజన సమావేశం**





**ఇబ్రహీంపట్నం, జూన్ 26 (నవభూమి ప్రతినిధి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆర్థిక పురోగతి సాధించాలని, అందుకు స్థానిక అవసరాల రీత్యా అవకాశాలను కల్పించుకోవాలని డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్‌లోని ఓ హెూటల్ లో ది హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంకు పరిపాలన నివేదిక, బ్యాంకు జమ, ఖర్చు, లాభనష్టాలు, ఆస్తులు అప్పులను మహాజన సభ ముందు ప్రవేశపెట్టారు. అనంతరం మాట్లాడుతూ ఆర్థిక పురోగతే లక్ష్యంగా జిల్లాలోని పీఏసీఎస్‌లకు నాబార్డు నుంచి స్థానిక అవసరాలను బట్టి వ్యాపారాలు చేసుకోవడానికి రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించి రైతులకు అన్ని రకాలుగా సేవలు అందించాలని అన్నారు. పీఏసీఎస్‌లను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ ఛైర్మన్ ఎస్ రవీందర్ గౌడ్, సీఈఓ భాస్కర సుబ్రహ్మణ్యం, డైరెక్టర్లు పి అంజిరెడ్డి, డి చంద్రశేఖర్, బి సతీష్, ఎం బాల్ రెడ్డి, పి రామ్ రెడ్డి, పి లక్ష్మారెడ్డి, కె శ్యాంసుందర్ రెడ్డి, జి సైదా, పీజీవి రాణి, ప్రొఫెషనల్ డైరెక్టర్ వి గిరిధర్, డీసీసీబీ బ్యాంక్ జనరల్ మేనేజర్ లు ప్రభాకర్ రెడ్డి, ఫణి శ్రీరాం, డిప్యూటీ జనరల్ మేనేజర్ లు నాగంజలి, కిరణ్ కుమార్, సతీష్ రెడ్డి, వివిధ మండలాల సొసైటీ ఛైర్మన్ లు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం

**◆ రూ.1605 కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి**

**◆ రూ. 45 కోట్లతో ఎన్.హెచ్.65-అమీన్ పూర్ రోడ్డు విస్తరణ**

**◆ పిఎసి ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 26:** శేరిలింగంపల్లిలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.200 కోట్లు మంజూరు చేశారని పిఎసి ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వెల్లడించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి నుండి అమీన్ పూర్ వరకు రూ.45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, డీసీ పి.మోహన్ రెడ్డిలతో కలిసి పిఎసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ జాతీయ రహదారి 65 నుండి శ్రీదేవి థియేటర్ మీదుగా అమీన్ పూర్ వరకు 2.7 కిలో మీటర్ల పొడవుతో 4 వరుసల రోడ్డు, 2 వరుసల సర్వీస్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం గతంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రూ.1650 కోట్ల నిధులు మంజూరుచేశారని తెలియచేశారు. శేరిలింగంపల్లిలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టడానికి రూ.200 కోట్లు నిధులు మంజూరు చేశారని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే గాంధీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలబెడుతామని పిఎసి ఛైర్మన్ గాంధీ తెలిపారు. ఈ రోడ్డు విస్తరణ వల్ల ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్-4కు సులువుగా చేరుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి బీహెచ్ఈఎల్ జంక్షన్ నుండి అమీన్‌పూర్ రోడ్డుకు నేరుగా లింక్ కలిపి అభివృద్ధి చేయడం చాలా అవసరమని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. ఈ శంకుస్థాపనకు జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ విభాగం ఎస్ఈ శ్రీలక్ష్మి, ఈఈ నామ్యా, డీఈ హరీష్ బాబు, ఏఈ శివకృష్ణ యాదవ్, చందానగర్ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇ.నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు రెడ్డి రఘునాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కట్ల రఘుపతి రెడ్డి, దొంతి లక్ష్మీనారాయణ గౌడ్ దుర్గం వీరేశం గౌడ్ జి మోహన్ గౌడ్ కె.సునీత ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, జి.జనార్ధన్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, గురుచరణ్ దూబే, ఓ.వెంకటేశ్వర్లు, కె.ప్రభాకర్ రెడ్డి, ఎల్లమయ్య, కరుణాకర్ గౌడ్, ఎంవి ప్రసాద్, సందీప్ రెడ్డి, చంద్రిక, పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.